# మినీ కథ

## నాన్నా.... కథచెప్పవూ....

"నాన్నా? కథ చెప్పవూ...." అడిగాడు నాని, నా గుండెల మీద పడుకుని. చిన్నగా నవ్వి నాని తల నిమిరాను. నానికి ఆరేళ్ళు. వాడికి ఊహ తెలిసిన మొదలు ప్రతిరోజు రాత్రి ఏదో ఒక కథ చెప్పి నిద్రపుచ్చాల్సిందే! వాడికి ఏ కథ చెప్పాలాఅని ఆలోచిస్తుండగా, పొట్ట మీద కితకితలు పెట్టి కిలకిలా నవ్వాడు. "ఆగరా కన్నా.... చెప్తున్నా నుండు" వాడి చేతులు రెండూ గట్టిగా పట్టుకున్నాను. దాదాపుగా నాకు తెలిసిన కథలన్నీ వాడికి తెలుసు. వాడి గురించి నేను కూడా చందమామలు, బాలమిత్రలు చదవాల్సి వస్తోంది. మధ్యాహ్నం ఆఫీసులో చదివిన బాలకంజనిలోని కథ చెప్పడం మొదలు పెట్టాను. "అనగనగానేమొ.... ఒక ఊళ్ళో" టక్కున మంచం దిగేశాడు. అర నిముషం నావంక కోపంగా చూసి తరువాత అన్నాడు.

"ఫో... నీకసలు కథలు చెప్పడంరాదు. అనగనగా ఒక ఊళ్లో రాజు.... రాజుకేమొ ఏడుగురు కొడుకులు.... వాళ్ళు అడవి కెళ్ళారు.... లేకపోతె అనగనగా ఒక బామ్మ వున్నాడు.... బామ్మ దికో మేకుంది.... మేకేమొ పిల్లుంది.... నాకొద్దు" వాడి మాటలకి నవ్వొచ్చి, బ్రతిమాలి పక్కనే పడుకో పెట్టుకొని ఇంకోటి చెప్పసాగాను.

"అవంతిపురంలో ఒక రాజున్నాడు. ఆయనకేమొ అందమైన కూతురుంది. ఆమె పేరు మేఖలాదేవి. ఒక రోజు రాకుమారి ఉద్యానవనంలో విహరిస్తుండగా తెల్లని హంస ఒకటి కన్పించింది. దాని కాలికేమొ గాయం అయ్యింది." అప్పటి దాక 'ఉ' కొడ్తున్న నాని ఆపేశాడు. నిద్ర పోయేడెమో అనుకుని తల పక్కకి తిప్పిచూశాను. హఠాత్తుగా వాడు తరువాత కథ గబ, గబా చెప్పేశాడు. "అప్పుడేమొ... హంసను రాకుమారి చేతిలోకి తీసుకుంటుంది. మందేసి కట్టు కడుతుంది. దానికి నెప్పి తగ్గుతుంది. హంస రాకుమారుడుగా మారతాడు. ఇద్దరూ పెళ్ళి చేసుకుంటారు." "గుడ్‌నైట్" చెప్పి పడుకున్నాడు.

మర్నాడు ఆఫీసునుంచి వచ్చేసరికి నాని ఏదో రాస్తూ కనిపించాడు "కన్నా! ఏమిట్రా రాస్తున్నావ్" కుర్చీలో కూర్చుంటూ అడిగాను.

పెన్సిల్ గడ్డంమీద పెట్టుకొని పెద్ద రచయితలా ఫోజిచ్చి చెప్పాడు "కథ."

వాడేం రాస్తున్నాడో తెలుసుకోవాలన్న ఉత్సాహంతో చదువుతాను ఇవ్వమన్నాను. నాని రాసింది చదువుతుంటే తల గిర్రున తిరిగినట్లైంది.

"రాత్రి 12 గంటలు.... సమయం.... రాజు శ్మశానం వైపు నడుస్తున్నాడు వేగంగా. ఎక్కడో నక్క ఊలవేసింది. రెండు తెలుపిల్లులు కీచుగా అరిచాయి. అతన్ని రెండు కళ్ళు గమనిస్తున్నాయన్న విషయము రాజుకి తెలియదు. శ్మశానంలో కెళ్ళి, సమాధిని తవ్వి, దాంట్లోంచి శవాన్ని బైటకి తీసాడు" చదివిన నాకు, వాడికేం చెప్పాలో తెలియలేదు.

**-గురజాడ రాజశేఖర్**

---

## ఫర్ యువర్ ఇన్ఫర్మేషన్

### తెలిస్తే చెప్పుకోండి

1) స్వామి వివేకానంద పుట్టిన తేది 2) మన రిజర్వ్‌బ్యాంక్ స్థాపించిన సంవత్సరం 3) మనదేశంలో ప్రథమ వితంతు వివాహం జరిగిన తేది 4) మనదేశంలో మొట్టమొదటి పత్రిక, సంవత్సరం 5) ఎక్కువ ఆదాయం వచ్చే దేవాలయం 6) మొట్టమొదటి తెలుగునవల, సంవత్సరం, రచయిత్రి 7) గాంధీచిత్ర దర్శకుడు.

పంపినవారు : జె. వెంకటముని (పలమనేరు)

సమాధానాలకోసం 30వ పేజీ చూడండి

---


**STATEMENT ABOUT OWNERSHIP AND OTHER PARTICULARS ABOUT SRAVANTHI VINNUTHANA VARA PATRIKA, HYDERABAD**

**FORM IV**

Rule 8 of the Registration of Newspaper (Central) Rules 1956

| | | |
|---|---|---|
| 1. Place of Publication | : | **SHILPI GRAPHICS PVT. LTD.** 6-3-1099/2, Rajbhavan Road Somajiguda, Hyderabad - 500 482 A.P. |
| 2. Periodicity of its Publication | : | **WEEKLY** |
| 3. Printer's name | : | **K. CHENNA REDDY** |
| Whether citizen of India | : | Yes |
| Address | : | 8-2-248/B/9, Journalists' Colony Road NO.3, Banjara Hills Hyderabad - 500 034, A.P. |
| 4. Publisher's name | : | **K. CHENNA REDDY** |
| Whether citizen of India | : | Yes |
| Address | : | 8-2-248/B/9, Journalists' Colony Road No.3, Banjara Hills Hyderabad - 500 034, A.P |
| 5. Editor's name | : | **MALLADI VENKATAKRISHNAMURTY** |
| Whether citizen of India | : | Yes |
| Address | : | 68, Rashtrapathi Road SECUNDERABAD - 3, A.P. |
| 6. Names and address of Individuals who own newspaper and partners or shareholders holding more than one per cent of the total capital | : | **K. CHENNA REDDY** |

I, **K. CHENNA REDDY**, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Date:20/02/1987

Sd/-
**K. CHENNA REDDY**
Publisher